# హెబ్రీ లిప్యాంతరీకరణ

దేవుని వాక్యమును మూల భాషలలో చదువుట లేఖన భాగములకు సంపూర్ణ రుచిని తెస్తుంది. మనం పరిశీలిస్తున్న లేఖన భాగములకు స్పష్టతను చేకూర్చుటలో సహాయపడుటకు ఈ సంపుటిలో అనేక హెబ్రీ మరియు గ్రీకు పదములు జోడించుట జరిగింది. ఏ భాషలోనికైనా అనువదించుట మరియు లిప్యాంతరీకరణ చేయుట కష్టమైనప్పటికీ, హెబ్రీ భాషలో ఒక విశేషమైన సవాల్ కనిపిస్తుంది. మొదటిగా, ఇది పురాతనమైన భాష, మరియు పదజాలము ఉచ్చరణ కాలక్రమేణా అభివృద్ధి చెందింది. కాబట్టి, హెబ్రీ లిప్యాంతరీకరణ ఎలా చెయ్యాలని సంపాదకుల కమిటీ చర్చించి, ఈ సంపుటి కొరకు మా సొంత పద్ధతిని అవలంభించాము. మా పాటకులందరికీ హెబ్రీ బాషను గూర్చిన క్రియా జ్ఞానము ఉండదని ఊహించుట జరిగింది. మా పద్ధతి ఉచ్చరణను సులువు చేసి పద అధ్యయనాలలో సహాయపడే లిప్యాంతరీకరణను అందించుటకు కృషి చేస్తుంది. దీనిని సాధించుటకు, వ్యాఖ్యానం అంతటిలో ఈ క్రింది నియమాలను మేము ఉపయోగించాము.

*నియమం 1.* “Begad Kapath” అక్షరముల యొక్క ధృడమైన/ సున్నితమైన ఉచ్చరణలో ఏ మార్పు సూచించబడదు: בּבגּגדּד כּכפּפתּת ఈ అక్షరములు ధృడమైనవా లేక సున్నితమైనవా అనునది పదము యొక్క అర్థం మీద ప్రభావం చూపదు.

*నియమం 2.* *Daghesh Forte* హల్లులను రెండింతలు చేయుటను సూచించినప్పుడు, లిప్యాంతరీకరణలో కూడ పదము రెండింతలవుతుంది.

*నియమం 3.* Tetragrammaton (יְהוָה) *YHWH* అని లిప్యాంతరీకరణ చేయబడి వాక్య భాగములో “యెహోవా” అని వ్రాయబడినది. ఈ పదమునకు వాస్తవిక హల్లుల బిందువులు తెలియదు కాబట్టి, ఈ వ్యాఖ్యానంలో ఈ పదము వచ్చినప్పుడు అవి విడిచిపెట్టబడినవి, కాబట్టి అది יהוה అని వ్రాయబడెను.

*నియమం 4.* లిప్యాంతరీకరణ హల్లుగా వాడినప్పుడు ה మధ్య బేధమును చూపుటకు మరియు హచ్చు అక్షరముగా వాడినప్పుడు ה హల్లు *Qamets* ను పొందిగించుటకు ఉపయోగించబడుతుంది.

*నియమం 5.* ఉచ్చరించబడు *sheva* $^{e}$ అని సూచించబడుతుంది.

*నియమం 6.* “Torah” (ధర్మశాస్త్రము) అనే పదము సామాన్యముగా ఉపయోగించు పదము కాబట్టి, ఈ పదమును ఆరంభించు ת *t* అని గాక *th* అని లిప్యాంతరీకరణ చేయబడినది.

లిప్యాంతరీకరణ చేయబడిన పదముల ఉదాహరణలు:

לְדָוִד, *l*$^{e}$*dawid*; חַטָּאִים, *chatta’im*; תּוֹרָה, *torah*; אַשְׁרֵי, *’ashrey*; and אִישׁ, *’ish*

**హల్లులు**

హెబ్రీ భాషలో ఇరవైమూడు హల్లులు ఉన్నాయి. వాటి పేరు-, హెబ్రీ గుర్తు, మరియు లిప్యాంతరీకరణ రూపంలో క్రింద ఇవ్వబడినాయి.

| **పేరు** | **హెబ్రీ** | **లిప్యాంతరీకరణ** |
|---|---|---|
| *అలెఫ్* | א | ’ |
| *బెత్* | ב | *b* |
| *గిమెల్* | ג | *g* |
| *దలేత్* | ד | *d* |
| *హె* | ה | *h* |
| *వావ్* | ו | *w* |
| *జైన్* | ז | *z* |
| *హెత్* | ח | *ch* |
| *తెత్* | ט | *t* |
| *యొాద్* | י | *y* |
| *కాఫ్* | כ ךּ | *k* |
| *లమేద్* | ל | *l* |
| *మెమ్* | מ ם | *m* |
| *నున్* | נ ן | *n* |
| *సమెఖ్* | ס | *s* |
| *ఐన్* | ע | ‘ |
| *పె* | פ ף | *p* |
| *సదే* | צ ץ | *ts* |
| *కోఫ్* | ק | *q* |
| *రేష్* | ר | *r* |
| *సిన్* | שׂ | *ś* |
| *షిన్* | שׁ | *sh* |
| *టావ్* | ת | *th* |

## అచ్చులు

హెబ్రీ భాషలో అచ్చులు మూల అర్థము కంటె ఎక్కువగా పదం యొక్క రూపమును నిర్ధారించుటకు ఉపయోగిస్తారు. వాటి ఉచ్చారణ మరియు వ్యాకరణ కార్యమును తెలుసుకొనుటకు వీలుగా ఈ అచ్చుల మధ్య బేధమును తెలుపుటకు ప్రయత్నించాము. వాటి పేరు, హెబ్రీ చిహ్నం, మరియు లిప్యాంతరీకరణ రూపంలో క్రింద ఇవ్వబడినాయి.

| **పేరు** | **హెబ్రీ** | **లిప్యాంతరీకరణ** |
|---|---|---|
| *కామేట్స్* | ◌ָ | *a* (long) |
| *పటాక్* | ◌ַ | *a* (short) |
| *సేరె* | ◌ֵ | *e* (long) |
| *సెగోల్* | ◌ֶ | *e* (short) |
| *హిరెక్ యోద్* | ◌ִי | *i* (long) |
| *హిరెక్* | ◌ִ | *i* (short) |
| *కామేట్స్ యోద్* | ◌ָי | *ay* |
| *సెగోల్ యోద్* | ◌ֶי | *ey* |
| *సేరె యోద్* | ◌ֵי | *ey* |
| *హోలెం* | וֹ | *o* (long) |
| *కామేట్స్-హటుఫ్* | ◌ָ | *o* (short) |
| *షురెక్* | וּ | *u* (long) |
| *కిబ్బుట్స్* | ◌ֻ | *u* (short) |
| *హటేప్-పటాక్* | ◌ֲ | *a* |
| *హటేప్-సెగోల్* | ◌ֱ | *e* |
| *హటేప్-కామేట్స్* | ◌ֳ | *o* |